రైతులకు యూరియా తిప్పలు

- యూరియా కావాలంటే.. ఇతర మందులు కొనాలని లింకు పెడుతున్న ఎరువుల దుకాణదారులు
- పీఏసీఎస్ వద్దనే యూరియా కొనుగోలు చేస్తున్న రైతులు
- డిమాండ్‌కు తగిన యూరియా లేకపోవడంతో ఇబ్బందులు


యూరియా కోసం పీఏసీఎస్ ఎదుట నిల్చున్న రైతులు

ఆత్మకూరు(ఎం): యూరియా కోసం మండల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని ప్రైవేటు ఎరువుల దుకాణాల వ్యాపారులు రైతులకు యూరియా కావాలంటే ఇతర ఎరువుమందులను కచ్చితంగా కొనాల్సిందేనని లింకు పెడుతున్నారు. అవసరంలేని మందులను రైతులకు అంటగడుతుండడంతో రైతులు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం వద్దనే యూరియాను తీసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. పీఏసీఎస్ గోదాంలో డిమాండ్‌కు తగ్గ యూరియా లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సంఘానికి వచ్చే యూరియా లోడ్‌ల కోసం నిత్యం ఎదురుచూపులు తప్పడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు.

పీఏసీఎస్ వద్ద బారులు

ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం గోదామ్‌కు సోమవారం సాయంత్రం లారీ లోడు (400బస్తాలు)ల యూరియా వచ్చింది. యూరియా వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న రైతులు మంగళవారం ఉదయం ఆరు గంటలకే పీఏసీఎస్‌కు వచ్చి బారులుదీరారు. ఆధార్ కార్డుకు రెండు బస్తాలు ఇస్తామని చెప్పడంతో రైతులు కుటుంబ సభ్యులతో సహ వచ్చి వరుసలో నిల్చుని టోకెన్‌లు తీసుకున్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి 400బస్తాల యూరియాను 200 మంది రైతులకు పంపిణీ చేశారు. యూ రియా దొరకని రైతులు నిరుత్సాహంగా వెనుతిరిగి వెళ్లారు. కొందరు రైతులు యూరియా బస్తాలను నిల్వ చేసుకోవడం వల్ల అవసరం ఉన్న రైతులకు యూరియా బస్తాలు అందడం లేదని పలువురు వాపోతున్నారు. పంటకు యూరియా వేసే సమయం దాటిపోతోందని, సరిపడా యూరియా పంపిణీ చేయాలని లేదా ఎరువుల దుకాణదారులు ఇతర మందులు తీసుకోవాలని లింకు పెట్టకుండా యూరియా ఇచ్చే విధంగా వ్యవసాయశాఖ అధికారులు చర్య తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

రెండు బస్తాలే దొరికింది



ఏడు ఎకరాలు వరిసాగు చేస్తున్నాను. 10 బస్తాల యూరియా అవసరం ఉంది. పీఏసీఎస్‌లో రెండు బస్తాలు దొరికింది. ప్రైవేటు ఎరువుల దుకాణాల డీలర్లు యూరియా కావాలంటే రూ.1000 ఇతర మందులు అంటగడుతుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. పీఏసీఎస్‌లో డిమాండ్‌కు తగ్గ యూరియా రాకపోవడంతో యూరియా కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

– మాద ఉపేందర్, రైతు, కామునిగూడెం

ముందస్తుగా తీసుకెళ్తున్నారు

కొంతమంది రైతులు అవసరం లేకున్న ముందస్తుగా యూరియాను తీసుకపోతున్నారు. దీంతో ప్రస్తుతం అవసరం ఉన్న రైతుకు ఇబ్బందులు ఏర్పాడుతున్నాయి. రైతులే కృత్రిమ యూరియా కొరతను సృష్టించుకుంటున్నారు.

– కిరణ్, సీఈఓ, ఆత్మకూరు(ఎం)

ఇబ్బందులకు గురిచేయొద్దు



ఎరువుల దుకాణదారులు యూరియా బస్తాకు ఫెస్టిసైడ్స్ మందులు అంటగడుతున్నారని తెలిసింది. యూరియా బస్తాలకొచ్చే రైతులను ప్రైవేట్ డీలర్లు ఇతర మందులు తీసుకోవాలని ఇబ్బందులకు గురి చేయొద్దు. రైతులను ఇబ్బందులకు గురిచేసే దుకాణదారులపై చర్య తీసుకుంటాం.

– ఎస్. శిల్ప, ఏఓ, ఆత్మకూరు(ఎం)

బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి


మాట్లాడుతున్న ఎంపీపీ సుధీర్ రెడ్డి

బొమ్మలరామారం : అధికారులు అలసత్వం వహించకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలపై వాట్సాప్ గ్రూపుల్లో వైరలవుతున్న ఫేక్ న్యూస్‌పై సంబంధిత అధికారులు ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాలన్నారు. గ్రామాల్లో జరిగే ప్రతి అభివృద్ధి పనుల్లో ప్రొటోకాల్ తప్పనిసరిగా పాటించి స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదన్నారు. మరో రెండు రోజుల్లో మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తానని పూర్తి నివేదికతో సమావేశానికి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, పలు శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో గద్దర్‌దే కీలకపాత్ర


గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరి : మలిదశ తెలంగాణ ఉద్యమంలో గద్దర్‌దే కీలకపాత్ర అని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి అన్నారు. మంగళవారం పట్టణంలో ప్రజా గాయకుడు గద్దర్ సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. తెలంగాణ సాధనకోసం జరిగిన ఉద్యమంలో గద్దరలేని ఉద్యమాన్ని ఊహించలేమన్నారు. భువనగిరి గడ్డతో గద్దర్‌కు మంచి సంబంధాలున్నాయన్నారు. జానపద పాటలతో ఉద్యమానికి ఊపిరి పోసిన నాయకుడు గద్దర్ అన్నారు. తుది శ్వాస వరకు పేద ప్రజల పక్షాన నిలబడిన వ్యక్తి అన్నారు. అంతకు ముందు గద్దర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రావి సురేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గాదె ఇన్నయ్య, నాగారం అంజయ్య, బట్టు రాంచంద్రయ్య, బెల్లి చంద్రశేఖర్, రాజ నర్సింహ, శ్రీనివాసచార్యులు, బాలనర్సయ్య, భువనగిరి శ్రీనివాస్‌నేత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


భూదాన్‌పోచంపల్లి : పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కప్రాయిపల్లి, జూలూరు గ్రామాలకు చెందిన 200ల మంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు మంగళవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో బీఆర్‌ఎస్ హాట్రిక్ విజయం సాధించేలా కార్యకర్తలంతా సమష్ఠిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు గోడల్ల ప్రభాకర్ గౌడ్, యాకరి రేణుక నర్సింగ్‌రావు, ఎంపీటీసీ శంకరమ్మ కిష్టయ్య, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాగీరు సత్యనారాయణ, నాయకులు ఐతరాజు భిక్షపతి, పులమోని బస్వయ్య, పాంకుంట్ల బస్వయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం


తుర్కపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న కర్ణాటక ఎమ్మెల్యే డాక్టర్ చంద్రులమని


చౌటుప్పల్ : సమావేశంలో మాట్లాడుతున్న బసనగౌడ పాటిల్

తుర్కపల్లి: బీజేపీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కర్ణాటక రాష్ట్రం గడాక్ ఎమ్మెల్యే చంద్రులమని అన్నారు. ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్ర ఇన్‌చార్జులు, బూత్ స్థాయి అధ్యక్షులతో మంగళవారం నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మాజీ సర్పంచ్ పడాల చంద్రం, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి ఇళ్లకు వెళ్లి స్థానిక రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, సూధగాని హరిశంకర్‌గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు సుభాష్‌రెడ్డి, అధికార ప్రతినిధి రాజుగౌడ్, యాట పెంటయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేశ్, ఆకుల సైదులు, జిల్లా నాయకులు సత్యనారాయణ, శత్రు నాయక్, శ్రీనివాస్, పెండెం నర్సింహులు, సర్పంచ్ పడాల వనితశ్రీనివాస్, సర్పంచ్ జక్కుల శ్రీవాణి వెంకటేశ్, నరేందర్‌నాయక్, నర్సింహ యాదవ్, పురుషోత్తమ్‌రెడ్డి, రమేశ్‌నాయక్, ఞ భాస్కర్‌యాదవ్, రామచంద్రం, లావణ్య పాల్గొన్నారు.

మునుగోడులో బీజేపీ జెండా ఎగురవేయాలి

చౌటుప్పల్ : రానున్న ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయాలని కేంద్ర మాజీ మంత్రి, కర్ణాటక రాష్ట్ర విజయపురి ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ అన్నారు. ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలోని పద్మశ్రీ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ గెలుపుకోసం ప్రతిఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు బీఆర్‌ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మున్సిపల్ అధ్యక్షుడు ఊడుగు వెంకటేశం, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, బత్తుల జంగయ్య, చలమల్ల యాదిరెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, బాతరాజు సత్యం, కట్ట కృష్ణ, గోశిక పురుషోత్తం, వనం ధనుంజయ, కడారి అయిలయ్య, ఊదరి రంగయ్య, కాసుల వెంకటేశం, బుడ్డ సురేష్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

భువనగిరి : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కర్ణాటక రాష్ట్ర చింబోలి ఎమ్మెల్యే డాక్టర్ అవినాష్ జాదవ్ అన్నారు.ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని అర్రూర్, జంగారెడ్డిపల్లి గ్రామాల్లో ఆ పార్టీ జెండా ఆవిష్కరించారు. శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న ఉచిత బియ్యం పంపిణీని పరిశీలించారు. అనంతరం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సుధాకర్, చందా మహేందర్ ,చిక్క కృష్ణ, లింగస్వామి,పాశం భాస్కర్ , సీఎస్‌రెడ్డి, సత్తయ్య, కృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ధర్నా


కంపెనీ ఎదుట ధర్నా చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు

మోత్కూరు : మండలంలోని పనకబండ గ్రామంలోని డైమండ్ హెచరీస్‌లో విధుల నుంచి తొలగించిన నలుగురు మహిళా కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆ కంపెనీ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ యాజమాన్యం కార్మికుల మధ్య కక్షలు పెంచుతూ ఒకరికొకరి మధ్యన గొడవలు సృష్టిస్తుందని ఆరోపించారు. తమకు అనుకూలంగా ఉండే కార్మికులకు ఒక రకమైన పనులను, ప్రతికూలంగా ఉండే కార్మికులకు మరో రకమైన పనులను చేయిస్తూ మానసికంగా, శారీరకంగా వేధింపులకు పాల్పడుతుందన్నారు. ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు సామ శ్రీనివాస్‌రెడ్డి, మాట్లాడుతూ యాజమాన్యం దిగివచ్చే వరకు ధర్నా నిర్వహి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నర్సయ్య, సహాయ కార్యదర్శి సందీప్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాకేష్‌రెడ్డి, మధు, చంద్రయ్య, భాగ్యమ్మ, లలిత, అరుణ, గణేష్, రంగారెడ్డి, రమాదేవి, కుమార్, అనిత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు ముదిరాజ్‌లు రాజీనామా చేయాలి


భువనగిరిటౌన్ : మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం యువ నాయకులు

చౌటుప్పల్ : బీఆర్‌ఎస్ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో ముదిరాజ్‌లకు స్థానం కల్పించకపోవడం దారుణమని, వెంటనే బీఆర్‌ఎస్‌లో ఉన్న ముదిరాజ్‌లు ఆపార్టీకి రాజీనామా చేయాలని ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకుడు దేప శ్యాం సుందర్ అన్నారు. మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో దేప మత్స్యగిరి, గుండ్ల లింగస్వామి, సత్యబోయిన మల్లేష్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు సీటు కేటాయించకపోవడం దారుణం

భువనగిరిటౌన్ : బీఆర్‌ఎస్ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో ముదిరాజ్‌లకు ఒక్క సీటు కేటాయించకపోవడం దారుణమని బస్వాపురం ముదిరాజ్ సంఘం యువ నాయకులు ఉడుత నరేష్, పులి స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని బస్వాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ సంఘం యువనాయకులు సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఉడుత ఆంజనేయులు, వినోద్, కర్ణాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ సీట్ల కేటాయింపులో బీసీలకు అన్యాయం

మోత్కూరు : బీఆర్‌ఎస్ అసెంబ్లీ అభ్యర్థుల తొలి జాబితాలో బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. బీసీలను చిన్న చూపు చూస్తున్న పార్టీలకు అసెంబ్లీ ఎన్నికలలో బీసీలు గుణపాఠం చెప్పాలన్నారు. సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రమేష్, పట్టణ అధ్యక్షులు మత్స్యగిరి నాగయ్య పాల్గొన్నారు.

నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలి

ఆలేరురూరల్: రాష్ట్రంలోని వికలాంగులకు నామినేటెడ్ పోస్టుల్లో రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 12 లక్షల మంది వికలాంగులు ఉంటే 5 లక్షల మంది మాత్రమే లబ్ధి పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్, బొల్లెపల్లి స్వామి, జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత, మదిర, పద్మజ, నాగయ పాల్, ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్


పాపన్న గౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : నేటితరానికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆదర్శప్రాయుడని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో బహుజన ప్రజాశక్తి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మునుసూరి యాదగిరి, బాలరాజు, జోగు శ్రీనివాస్, భారత భూషణ్, బొడిగె బాబు, బైరు రామాంజనేయులు, చంద్రయ్య, రామకృష్ణ, కొయ్యడ నర్సింహ, తండ రమేశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల పరిశీలన

మోత్కూరు: మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామ ప్రాథమిక, జెడ్పీ ఉన్నత పాఠశాల, మున్సిపల్ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలను మంగళవారం డీఈఓ నారాయణరెడ్డి సందర్శించారు. కొండగడప, పాటిమట్ల పాఠశాలల్లో మన ఊరు– మన బడి పనులు పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓ శ్రీధర్ ఉన్నారు.

అడ్డగూడూరు: అడ్డగూడూరు మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలను డీఈఓ నారాయణరెడ్డి మంగళవారం పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఆయన వెంట మండల విద్యాధికారి శ్రీనివాస్ ఉన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

గుండాల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పరిశీలించారు. మహిళా కార్యక్రమానికి వచ్చిన మహిళలకు నిర్వహిస్తున్న పరీక్షలపై తనిఖీ చేశారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలకు పరీక్షలు నిర్వహించి ఎప్పటికప్పుడు ఆయన వెంట డాక్టర్ హైమావతి ఉన్నారు.

ఆలయాల్లో బీఆర్‌ఎస్ నాయకుల పూజలు

సాక్షి నెట్‌వర్క్ : మూడోసారి ఆలేరు నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే గొంగిడి సునీతకు టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం నియోజకవర్గంలోని పలు మండలాల్లోని ఆలయాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. యాదాద్రి వైకుంఠ ద్వారం వద్ద బీఆర్‌ఎస్ శ్రేణులు 516 కొబ్బరికాయలను కొట్టారు. అనంతరం ఆలయంలో సీఎం కేసీఆర్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి పేరుపై అష్టోత్తర పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

తుంగతుర్తి కాంగ్రెస్ టికెట్ కోసం యుగేంధర్ దరఖాస్తు

మోత్కూరు : తుంగతుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ కోసం సదర్శాపురం గ్రామానికి చెందిన అడ్వకేట్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్రెపాటి యుగేంధర్ మంగళవారం గాంధీభవన్‌లో టీపీసీసీ ఎలక్షన్ కమిటీ అధికారి ప్రతాప్‌రెడ్డికి దరఖాస్తు అందజేశారు. తనకు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ కోసం అవకాశం కల్పించాలని కోరారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడెపు నాగరాజు, కుమారస్వామి ఉన్నారు.

సభను జయప్రదం చేయాలి

భువనగిరి : సెప్టెంబర్ 3న నిర్వహించనున్న పద్మశాలీ శంఖారావం మహా సభను జయప్రదం చేయాలని పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆ సంఘం కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బోట్లపరమేశ్వర్, వంగారి బాలనర్సయ్య, శ్రీధర్, శ్రీరామ్ సత్తయ్య, ఆదినారాయణ, వైకుంఠం, అంజనేయులు, బాలరాజు, జంగయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

భువనగిరి : మండలంలోని బస్వాపురం గ్రామంలో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, ఎంపీపీ నరాల నిర్మలవెంకటస్వామి యాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో మచ్చ కాశీనాథ్ , ఉడుత నరేష్, ఏశాల రాజు, వెములేష్, యాదగిరి, రమేష్, కోమురయ్య, యాదయ్య, విజయ్ ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య, జనగాం పాండు, యశీల్‌గౌడ్, మాజీ ఎంపీపీ రమేష్, రామచంద్రయ్య, సర్పంచ్ మంజుల , పాండు ఉన్నారు.

కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేయడం సమంజసం కాదు

భువనగిరిటౌన్: సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేయడం సమంజసం కాదని డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ అన్నారు. మంగళవారం భువనగిరిలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ గజ్వేల్‌లో ఓడిపోతాననే భయంతోనే కామారెడ్డిలో షబ్బీర్ అలీపై పోటీ చేయడానికి సిద్ధమైనట్టు తెలుస్తుందన్నారు. సీఎం కేసీఆర్ మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తానని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. మహిళా పక్షపాతి అని చెప్పుకునే కేసీఆర్ మహిళలకు ఆరు టికెట్లు కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేష్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎండీ అవేస్ చిష్టి ఎండి ఆబిద్ అలీ ఎడ్ల శ్రీనివాస్ చుక్క స్వామి ఎండి ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు .

క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి : సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాండరి, ప్రధాన కార్యదర్శిగా నాగార్జున్, కోశాధికారిగా శ్రవణ్, రవిప్రసాద్, ఉపాధ్యక్షులుగా స్వామి, సీహెచ్ నందకిషోర్, మహేష్, ఝాన్సీరాణి, ప్రచార కార్యదర్శులుగా తిరుపతి, రామయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సత్తయ్య, బాలయ్య, శిరిష, చైతన్య, శ్రీనివాస్, వెంకటేశం, లింగయ్య, భాస్కర్, యాదయ్య, జ్యోతి, బాంబాబు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

భువనగిరి : పేదలకు ఇళ్ల స్థలాలను ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీ ల్దార్ మంజులారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సహాయ కార్యదర్శి చింతల మల్లేష్, నాయకులు వెంకటేశ్, అబిలాష్, పెంటయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలంతా ఏకం కావాలి

భూదాన్‌పోచంపల్లి : హక్కుల సాధనకోసం పద్మశాలీలంతా ఏకం కావాలని పద్మశాలీ మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో పద్మశాలీ మహాజన సంఘం ఆధ్వర్యంలో నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన అభినందన సభలో నేతన్న విగ్రహానికి విరాళాలు అందించిన దాతలను శాలువా కప్పి, మెమెంటో అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో చేనేత టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు తడక రమేష్, మెరుగు శశికళ, ధనుంజయ్య, సత్యనారాయణ, చండీకేశ్వర్, రాము, సీత వెంకటేశం, శ్రీశైలం, పాండు, మురళి, నర్సింహ, భారత బాలరత్నం పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వినతి

భువనగిరి : జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాల ఇస్తామన్నారు. జర్నలిస్టులకు రూ. 10 లక్షల బీమా ప్రీమియాన్ని పోస్టల్‌శాఖకు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో యూనియన్ ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యంబ నర్సింహులు, పోతంశెట్టి కరుణాకర్, భువనగిరి మల్లేశం, సోమయ్యే తదితరులు పాల్గొన్నారు.

వీవర్స్‌సెల్ మండల అధ్యక్షుడిగా గోయేల్



రామన్నపేట : కాంగ్రెస్ వీవర్స్‌సెల్ మండల అధ్యక్షుడిగా అప్పం గోయేల్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్‌నేత మంగళవారం నియామక పత్రం అందజేశారు. అదే విధంగా మండల ప్రధానకార్యదర్శిగా గోశిక వెంకటేశంను నియమించారు.

ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా ప్రవీణ్‌కుమార్

మోత్కూరు : ఎన్ఎస్‌యూఐ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడిగా మండలంలోని వెంపటి గ్రామానికి చెందిన కొండగడుపుల ప్రవీణ్‌కుమార్ నియామకమయ్యారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

భువనగిరి : వలిగొండ మండల పరిధిలోని టేకులసోమారం గ్రామానికి చెందిన బొల్లేపల్లి వినయ్ను ఎన్ఎస్‌యూఐ భువనగిరి నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు సన్మానం

భువనగిరి : మహాత్మాగాంధీ యూనివర్సిటీ మంగళవారం ప్రకటించిన 4, 6వ సెమిస్టర్ డిగ్రీ ఫలితాల్లో జాగృతి డిగ్రీ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మణిపాల్‌రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ సీహెచ్ నవీన్ పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ నవభారత్ డిగ్రీ కళా శాలలో 10కి 10 జీపీఏ సాధించిన విద్యార్థుల ను కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ సన్మానించారు.

చదువులో పోటీతత్వం పెంచుకోవాలి

చౌటుప్పల్ : ఎంజీయూ విడుదల చేసిన సెమిస్టర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మాతృశ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థులను మంగళవారం చైర్మన్ డాక్టర్ సుకుమార్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో కరస్పాంటెండెంట్ సుభాష్‌రెడ్డి, డైరెక్టర్‌లు శ్రీనివాస్, శ్రావణిరెడ్డి, ప్రిన్సిపల్ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పీజీ ప్రవేశ పరీక్షలో 17వ ర్యాంక్

యాదగిరిగుట్ట: పట్టణానికి చెందిన దాసరి శిరీష పీజీ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 17వ ర్యాంక్ సాధించింది. మంగళవారం వెలువడిన పీజీ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో 46 మార్కులు పొంది 17 ర్యాంక్ సాధించినట్లు దాసరి శిరీష తండ్రి వెంకన్న స్థానిక విలేకరులకు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

సమ్మె నోటీసు అందజేత

మోత్కూరు : నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టనున్న సమ్మెకు సంబంధించిన నోటీసును మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఎం.హేమంత్‌కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు సుజాత, తేజస్విని, జనార్దన్, మధు, వెంకన్న, లలిత పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

చౌటుప్పల్ : మండలానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మంగళవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మరోసారి అభ్యర్థిగా ఖరారైన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, నిరంజన్, నవీన్‌రెడ్డి, మాధవరెడ్డి, శంకర్‌రెడ్డి, రాంరెడ్డి, మల్లేశం తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

మోత్కూరు : తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్‌కు మూడో సారి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ పలువురు బీఆర్‌ఎస్ మండల నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పి.రమేష్, బి.కళ్యాణ్‌చక్రవర్తి, గజ్జి మల్లేష్, కె.అశోక్ రెడ్డి, తీపిరెడ్డి మేఘారెడ్డి, సోంమల్లు, విష్ణుమూర్తి, కౌన్సిలర్ కుమారస్వామి, వెంకటేశ్వర్లు, నగేష్, కూరెళ్ల పరమేష్, రాజశేఖర్ ఉన్నారు.

అడ్డగూడూరు : మరోసారి తుంగతుర్తి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గాదరి కిశోర్ కుమార్‌కు టికెట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్‌ను కలిశారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, వెంకటేశ్వర్లు, చిప్పలపల్లి మహేంద్రనాథ్ జనార్దన్‌రెడ్డి, బాబుమహిజన్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

గుండాల : మండల తహసీల్దార్‌గా జాల కుమారి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆమె వెంట డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఆర్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

సభను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 26న చేవెళ్లలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ దళిత గిరిజన డిక్లరేషన్ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు దర్గాయి హరిప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని రహదారి బంగ్లా లో డిక్లరేషన్ సభ సన్నాహాక సమావేశం నిర్వహించారు. సమావేశంలో పులిగిల్ల బాలయ్య, కొండాపురం గణేష్ ,అందే నరేష్ , ఎర్ర శ్రీరాములు, రాజు, బాలనరసింహ, గోపి శ్రీనివాస్, బాబు, మహేష్, శివ, శరత్ పాల్గొన్నారు.

నోట్ బుక్స్, వాటర్‌బాటిల్స్ అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దోతిగూడెం అంగన్‌వాడీ కేంద్రానికి శ్రీవైష్ణోదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్యాస్ పొయ్యితో పాటు చిన్నారులకు నోటుబుక్స్, వాటర్‌బాటిల్స్‌ను ఫౌండేషన్ చైర్మన్ పన్నాల రవీందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చిలువేరు రమేశ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగిళ్ల స్వప్నరాంరెడ్డి, ఎంపీటీసీ రావుల శ్రీదేవి శేఖర్‌రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు శివప్రసాద్, గుర్రం రఘుమారెడ్డి, అంగన్‌వాడీ టీచర్ కందాడి సంధ్య, ధనలక్ష్మి దేవేందర్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయంతో ఇబ్బందులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో మంగళవారం ఉదయం ఉదయం మూడు గంటల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. కా గా తహసీల్దార్ కార్యాలయంలో మూడు గంటల పాటు పనులు నిలిచిపోయాయి. తహసీల్దార్ కా ర్యాలయంలో నిరుపయోగంగా ఉన్న జనరేట ర్‌ను అందుబాటులోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు పంచాల రామాంజనేయులుగౌడ్ డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం వద్ద సెకండ్ ఏఎన్ఎంలు చేపట్టి దీక్షకు మంగళవారం ఆయన తన మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పోత్నక్ ప్రమోద్‌కుమార్, ఈరపాక నరసింహ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ , ఎలిమినేటి కష్టారెడ్డి, బండారు ఆగమయ్య గౌడ్ పాల్గొన్నారు.